కర్నూలు | నంద్యాల
వార్త
20 మార్చి 2026 శుక్రవారం పేజీలు 4

# శ్రీపండిత బుట్టే వీరభద్ర దైవజ్ఞ.. పంచాంగ శ్రవణం



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి19, ప్రభాతవార్త :** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకోని శ్రీగిరి క్షేత్రంలో ఉదయం ఆలయ ప్రాంగణంలోని శ్రీస్వామిఅమ్మవార్ల నిత్యకల్యాణమండపంలో దేవస్థాన అస్థాన సిద్ధాంతి శ్రీపండిత బుట్టే వీరభద్ర దైవజ్ఞచే రాజమండ్రివారిచే పంచాంగ శ్రవణం గావించారు. కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎం. శ్రీనివాసరావు, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, ఉభయదేవాలయాల ప్రధానార్చకులు, వేదపండింతులు, పలు విబాగాల అధికారులు, పలువురు సిబ్బంది ఈ కార యక్రమంలో పాల్గొన్నారు. పండితుల మంత్రోచ్ఛారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలనలతో ఉత్స వాలకు శ్రీకారం చుట్టారు. పంచాంగ శ్రవణం కంటే ముందు లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు, వేదపండింతులు సంకల్పాన్ని పఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌబాగ్యలతో విలసిల్లాలని, సకాలంలో వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరు అరోగ్యంగా ఉండాలని, జనులందరు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ ఆర్చకులు,



వేదపండింతుల సంకల్ప పఠనం చేసారు. అనంతరం మహాగణపతిపూజ జరిపించబడింది. తరువాత లోకక్షేమం కోసం శ్రీస్వామిఅమ్మవార్ల కల్యాణమూర్తులకు విశేష పూజలను నిర్వహించబడ్డాయి. స్వామివార్ల పూజాదికాల నూతన పంచాంగానికి కూడా పూజాదికాలు



# నందవరం శ్రీ చౌడేశ్వరి జ్యోతి..
# బ్రహ్మోత్సవాలు.. ప్రారంభం..!

**ఉత్సవాలకు సర్వం సిద్ధం : ఆలయ అధికారులు**



**బనగానపల్లె, మార్చి 19 ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం నందవరం గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి దేవి దేవస్థానంలో ఈ నెల 19న శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా జ్యోతి బ్రహ్మోత్స వాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఉత్స వాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని..

• వివరాలు 2లో



# కన్నుల పండువగా.. మల్లన్న రథోత్సవం..!

**: రమావాణీసేవిత రాజరాజేశ్వరి అలంకారం**





**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి19, ప్రభాతవార్త** శ్రీగిరిక్షేత్రంలో ఉగాది మహోత్స వముల సందర్భంగా నాల్గవరోజైన గురువారంనాడు శ్రీస్వామిఅమ్మవార్లకు ప్రత్యేకపూజలు జరిపించబడ్డాయి. ఆ తరువాత స్వామివారి యాగశాలలో చండీశ్వరపూజ, మండపారాధనలు, లోక కల్యాణం కోసం జపానుష్టానాలు రుద్రహోమం నిర్వహించబడ్డాయి. అదే విధంగా ఉదయం అమ్మవారి యాగశాలలో చండీహోమం జరిపించబడ్డాయి. ఉత్స వములో భాగంగా అమ్మవారికి విశేష కుంకుమార్చనలు, నవావరణార్చనలు చేయడం జరిగింది. కాగా సాయంత్రం 5.30గంటలకు సాయంకాల పూజలు, జపానుష్టానములు జరిపించబడ్డాయి.

**కన్నుల పండువగా మల్లన్న రథోత్స వం:** ఉగాదిమహోత్స వాలలో భాగంగా గురువారం సాయంకాలం రదోత్స వంలో సంప్రదాయాన్ని అనుసరించి ముందుగా రథాంగపూజ, రథాంగ హోమం, రథాంగబలి, కార్యక్రమాలు జరిపించబడ్డాయి. రథాంగబలిలో వసంతంతో నింపిన గుమ్మడికాయలు, కొబ్బరికాయలు, కుంభం(అన్నరాశి)సాత్వికబలిగా సమర్పించబడ్డాయి. తరువాత శ్రీస్వామిఅమ్మవార్ల రథంపైకి వేంచేబు చేయించి రథోత్స వం జరిపించబడింది. ఈ రథోత్స వ దర్శనం వలన సర్వపాపాలు తోలగిపోతాయని, కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది. కాగా రథోత్స వం సందర్భంగా రథానికి విశేషంగా పుష్పాలంకరణ చేయడం



జరిగింది. రథోత్స వంలో కోలాటం, చెక్కభజన, జానపద పగటి వేశాల ప్రదర్శన, కేరళ కథాకేళి, తప్పెట చిందు, కర్ణాటక జాంజ్, వీరగాసీ, కోమ్ముమవాయిద్యం, కన్నడ జానపదడోలు, నంది కోలుసేవ, మొదలైన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.

**రమావాణీసేవిత రాజరాజేశ్వరీ అలంకారం:** ఉగాది ఉత్స వాలల్లో చేయబడే శ్రీఅమ్మవారి అలంకారంలో భాగంగా బుదువారంనాడు అమ్మవారి ఉత్స వమూర్తికి రమావాణీ సేవిత రాజరాజేశ్వరీ అలంకారం, అలంకారమూర్తికి విశేషపూజలు జరిపించబడ్డాయి. చతుర్బుజాలు కలిగిన ఈ దేవి పాశం, అంకుశం, పద్మం, చెరుకుగడను ధరించి దర్శనం ఇచ్చారు. ఈ దేవిని దర్శించడం వలన కోరికలు నెరవేరుతాయని, సమస్యలన్నీ తోలగిపోతాయని చెప్పబడుతోంది.



# అల్వార్ ఖాన్ ఈద్గా.. ఏర్పాట్ల పరిశీలన

**: మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**నంద్యాల, మార్చి 19, ప్రభాతవార్తప్రతినిధిః** రంజాన్ పండుగను పురస్కరించుకొని నంద్యాల భీమవరం రోడ్డులోని అల్వార్ ఖాన్ ఈద్గా వద్ద శనివారం నిర్వహించనున్న సామూహిక ప్రార్థన ఏర్పాట్లను రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మం త్రి ఎన్ఎండి ఫరూక్ పర్యవేక్షించారు. ముస్లీం సోదరులు ప్రార్ధనల కోసం పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున ఎటువంటి ఇబ్బందులు కలుగుకుండా చూడాలని అధికారులను, నిర్వాహకులను అదేశించారు. ఎండ తీవ్రత దృష్టిలో వుంచుకొని తాగునీరు. షామియానాలు, మరుగుదొడ్ల సౌకర్యం పక్కాగా ఉండాలని సూచించారు. ఈద్గా పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలన్నారు. భీమవరం రోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రంజాన్ పండుగ అనేది క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక అని ఈపవిత్ర పర్వదినాన అల్వార్ఖాన్ ఈద్గా వద్ద ప్రార్థనలకు వచ్చే ప్రతిఒక్కరికి మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందరు ఈ పండుగను ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్, జైలాన్, మున్నా, అక్బర్, మిద్దె ఉశేని, సుబ్బి ప్రదీప్‌రెడ్డి, స్థానిక మైనార్టీ నాయకులు, ఈద్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ ఉరుకుంద లక్ష్మీ నరసింహ స్వామి అర్చకుడికి పురస్కారం



**కర్నూలు సీటీ (ఉరుకుంద) మార్చి 19, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం శ్రీ ఉరుకుంద లక్ష్మి నరసింహ ఈరన్న స్వామి పుణ్యక్షేత్రంలో ప్రదాన అర్చకుడిగా పనిచేస్తున్న జె. ఈరప్ప స్వామి ఉగాది పురస్కారం అందుకున్నారు. గురువారం ఉగాది పండుగ పర్వదినాన విజయవాడలోని కళాక్షేత్రం నందు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు , క్షేత్రంలోని వేద పండితులు, అర్చకులు మరియు ఆలయ సిబ్బంది అభినందలు తెలిపారు.

# మహానంది అర్చకుడికి ఉగాది పురస్కారం



**మహానంది, మార్చి 19, ప్రభాతవార్త :** మహానంది పుణ్యక్షేత్రంలో అర్చకుడిగా పనిచేస్తున్న రెంట చింతల వెంకట శేషయ్య శర్మ ఉగాది పురస్కారం అందుకున్నారు. గురువారం ఉగాది పండుగ పర్వదినాన విజయవాడలోని కళాక్షేత్రం నందు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు , క్షేత్రంలోని వేద పండితులు, అర్చకులు మరియు సిబ్బంది అభినందలు తెలిపారు.

# పరాభవ నామ సంవత్సరం.. శుభాలను తీసుకురావాలి..!

**కర్నూలు అభివృద్ధికి వేగంగా చర్యలు.. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి**



**కర్నూలు, హాస్పటల్ మార్చి 19, ప్రభాతవార్త :** పరాభవ నామ సంవత్స రం ప్రజలందరికీ శుభాలను తీసుకురావాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ ఆకాంక్షించారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది ఉత్స వాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గత సంవత్స రం సాఫీగా గడిచిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేసిందని తెలిపారు. మిడిల్ ఈస్ట్‌లో జరుగుతున్న యుద్ధం ప్రభావం పరోక్షంగా ఉండొచ్చని, అయితే కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన చర్యలు తీసుకుంటున్నందున ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కర్నూలు జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని మంత్రి తెలిపారు. ఓర్వకల్లు ప్రాంతంలో రిలయన్స్, అగస్త్య వంటి పలు ప్రాజెక్టులు వేగంగా కొనసాగుతున్నాయని, సెమీకండక్టర్ ప్రాజెక్ట్ కూడా త్వరలో ముందడుగు వేయనుందని చెప్పారు. మొత్తం రూ.50,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభమయ్యే అవకాశముందని పేర్కొన్నారు. ఆర్థిక పరమైన సవాళ్లు ఉన్నప్పటికీ రోడ్ల మరమ్మత్తులు, కాలువల బలోపేతం, నదుల నిర్వహణ వంటి పనులను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మాట్లాడుతూ ఉగాది పండుగకు ప్రత్యేకతను వివరించారు. యుగాద్ధి అంటే కొత్త ప్రారంభమని, జీవితంలో సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఉగాది పచ్చడి ఇస్తుందని అన్నారు. గత అపజయాలను మరచి కొత్త ఆశలు, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సంవత్స రం ప్రజలందరికీ సుఖశాంతులు, ఐశ్వర్యం, ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సాంప్రదాయ పంచకట్టుతో హాజరై అందరినీ ఆకట్టు కున్నారు. బీహార్ రాష్ట్రంతో ఆంధ్రప్రదేశ్ భౌగోళిక, సాంస్కృతిక ప్రత్యేకతలను పోల్చి వివరిస్తూ, ఇక్కడి పండుగలు, ఆహారం తనకు ఎంతో నచ్చాయని చెప్పారు. ఈ సందర్భంగా వేద పండితుడు కృష్ణమూర్తి, అర్చకులు గిరి మల్లయ్య, చెన్నకేశవ, బిచ్చు పుల్లయ్యలను శాలువలతో సన్మానించి ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. అలాగే కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులను సన్మానించారు. ప్రభుత్వ సంగీత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, గిరిజన విద్యార్థుల లంబాడా నృత్యం ప్రేక్షకులను అలరించాయి. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రియుడి కోసం భర్తను.. చంపిన భార్య..!

**: మద్యం తాపి బండ రాళ్లతో.. కొట్టి చంపిన భార్య, ప్రియుడు**
**: ఆత్మహత్యగా చిత్రీకరణ**
**: నిఘు తేల్చిన పోలీసులు**

**నంద్యాల, మార్చి 19, ప్రభాతవార్త ప్రతినిధి :** మానవత్వం మంట కలిసి పోతుంది, తాను చేసే వివాహేతర సంబందంనకు అడ్డుగా ఉన్నాడన్న నెపంతో ప్రియుడి కోసం తాళికట్టిన భర్తనే తలపై బండరాళ్లతో కొట్టి హత్యచేసిన మహిళ ఉదంతం విచారణలో తేలడంతో ప్రియురాలు, ప్రియుడు అడ్డంగా దొరికి పోయిన సంఘటన నంద్యాల పట్టణంలోని నూనెపల్లెలో చోటు చేసుకుంది. నంద్యాల పట్టణంలోని నూనెపల్లెకు చెందిన వ్యక్తి ఈ నెల 14వ తేదిన కుందూ నది వద్ద గుర్తు తెలియని శవంగా ముందు ఊహించారు. అటు తర్వాత అ శవం పెయింటరు హారీఫ్‌భాషదిగా గుర్తించారు. నూనెపల్లెకు చెందిన హారీప్ బాష పెయింటరు పని చేస్తు మద్యంకు అలవాటు పడ్డారు. దీనితో కుటుంబంలో నిత్యం కలహాలు జరిగేవి, అందులో బాగంగా ఈ నెల 14వ తేది ఇంటికి మద్య తాగు ఇచ్చి గొడవ పడి వెళ్లిపోయాడని శవమైకనిపించాడని బార్యఅమీదాబీ పోలీసులకు చెప్పారు. అయితే మృతుడి సోదరి, తమ్ముడు మా అన్న అత్మహత్య చేసుకునే పిరికివాడు కాదని ఎవరో హత్య చేశారని పోలీసులకు పిర్యాదు చేశారు. నాడు అనుమాన స్పద మృతిగా పోలీసులు బావించి విచారణ చేపట్టారు. ఎట్టకేలకు అత్మహత్యకాదు హత్యనే అంటు హంతకురాలు కట్టుకున్న బార్యనే అంటు పోలీసులు గుర్తించారు. దీనితో బార్య అమె ప్రియుడు ఇలియాస్‌ఖాన్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా నిజం ఒప్పుకున్నట్టు మూడవ పట్టణ పోలీసుల చెప్పారు. వారు తెలిపిన వివరాల మేరకు మృతిడి బార్య అబీదాబీకి ఇలియాస్‌ఖాన్‌కు చాలా కాలం నుండి వివాహేతర సంబందము కొనసాగుతుంది. దీనితో నిత్యము బార్య భర్తల మద్యన గొడవలు జరుగతుతున్నాయని ఎలాగైన భర్త హరీప్‌బాష అడుతొలగించుకోవాలని ప్రియుడి ఇలియాస్‌ఖాన్‌తో కుట్ర పన్ని 14వ తేది మద్యహ్నాము ప్రతాప్ థియేటరు వద్ద ఇలియాస్‌ఖాన్ అతని స్నేహితుడు కలిసి మృతునికి ఫుల్‌గా మద్యం తాపి దేవనగరు వద్ద ప్రియుడు ప్రియురాలు కలిసి బండరాళతో కొట్టి చంపి ఎవరిక అనుమానము రాకుండా ఎత్తుకుని వెళ్లి కుందూ కింద పడవేయము జరిగిందని పోలీసులు చెప్పారు.



# బిజెపి జిల్లా అధ్యక్షుడి పై చీటింగ్ కేసు నమోదు




**ఆదోని క్రైమ్, మార్చి,19 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా బిజెపి అధ్యక్షుడు అక్కం తోట రామకృష్ణ పై ఆదోని పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుడు రాంబాట్ల ప్రశాంత్ తెలిపిన వివరాలు ఆదోని పట్టణంలోని హెచ్.ఐ.జి లో నివాసముంటున్న రాంబట్ల ప్రశాంత్ అవని గోల్డ్ సంస్థ భూములను టేక్ ఓవర్ చేసుకోవడానికి 5.88 కోట్ల రూపాయలకు బేరం కుదిరింది, 25 లక్షల రూపాయలు అడ్వాన్స్ తీసుకొని మోసం చేశారని ఫిర్యాదు తో చీటింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ఏ1. బిజెపి జిల్లా అధ్యక్షుడు అక్కమ్మ తోట రామకృష్ణ, ఏ2. రామస్వామి మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు, ఏ3. అవని గోల్డ్ సంస్థ నిర్వాహకులు మల్యాద్రి తన్నీరు , ఏ4 జ్యోతి, ఏ5వెంకటే శ్వర్లు, ఏ6 శ్రీనివా సులు, ఏ7బ్రహ్మయ్య , ఏ8రాఘ వేంద్రరావు వీరి పై కేసు నమోదు చేసినట్టు సీఐ రామలింగమయ్య తెలిపారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.

**బిజెపి జిల్లా అధ్యక్షుడు అక్కమ్మ తోట రామకృష్ణ వివరణ కోరగా..**

ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి నా రాజకీయ ఎదుగుదల ఓర్వలేక కుట్రతో కేసు నమోదు చేయించాడు 25 లక్షల రూపాయలు తీసుకున్న మాట వాస్తవం అవని గోల్డ్ సంస్థకు సంబంధించిన భూములు కొనుగోలు చేయుటకు నేను మధ్య వ్యక్తిగా వ్యవహరించాను అంతకుమించి వేరే ఉద్దేశం లేదు నా రాజకీయ ఎదుగుదలను దెబ్బతీయాలని ఉద్దేశంతో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి కుట్ర తోనే కేసు నమోదు చేయించాడు అని అగ్రిమెంట్ కు సంబంధించిన డబ్బులు తిరిగి ఇప్పిస్తాము రమ్మని పిలిచినప్పటికీ రాకోకుండా బాధితుడు మరియు ఎమ్మెల్యే కుట్ర అంటూ ఆరోపించాడు బిజెపి జిల్లా అధ్యక్షుడు.





# శ్రీ మూల పెద్దమ్మ ఆలయంలో తెలుగు సంవత్సరాది ఉగాది పండగ శోభ..!

– దర్శనం కోసం బారులు తీరిన భక్తులు – భక్తిశ్రద్ధలతో తెలుగువారి తొలి పండగ
– అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్న భక్తులు



**గడివేముల, మార్చి 19, ప్రభాతవార్త;** గడివేముల మండలవ్యాప్తంగా గురువారంనాడు ఉగాది పండగ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పలు ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. పరాభవ నామ సంవత్సర (ఉగాది) పర్వదినం పురస్కరించుకుని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గడివేములలోని శ్రీ మూల పెద్దమ్మ తల్లి ఆలయం ఉగాది పండగ శోభను సంతరించుకుంది. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకని కాయ, కర్పూరం సమర్పించి, ఆకుపూజలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉగాది పండగ సందర ంగా ఆలయ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు ఆలయాన్ని రంగురంగుల పూల అలంకరణలతో మిరిమిట్లు గొలిపే విద్యుత్ కాంతుల్లో పండగ వాతావరణ ఉట్టిపడేలా దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ దేశం రమణారెడ్డి, ఆలయ ఈఓ టి.హనుమంతరావు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

**– షడ్రుచుల పచ్చడి...**

అన్ని పండలకూ పిండి వంటలు చేస్తారు. ఉగాది రోజున వాటికి తోడు ఉగాది పచ్చడి చేస్తారు. కొత్త చింతపండు, లేత మామిడి ముక్కలు, బెల్లం, వేపపూత, కారం, ఉప్పు తదితరాలు కలిపి షడ్రుచులతో తయారయ్యే ఈ పచ్చడి ఆరోగ్య, ఆధ్యాత్మిక సందేశాన్ని ఇస్తుంది. జీవితం అన్ని రుచుల సమ్మిళితమని, కష్ట సుఖాలను అనుభవిస్తూ సాగాలనే అర్థం ఇందులో దాగుంది.

**– పంచాంగ శ్రవణం**

మండలంలోని అన్ని గ్రామాల దేవాలయాల్లో పండితులతో పంచాంగ శ్రవణం కార్యక్రమం చేపట్టారు. ఇది రాబోయే సంవత్సరంలో పంటలు, వర్షాల గురించి చెబుతుందని ప్రజల విశ్వాసం.

**– వనుల ఆది... ఉగాది**

వసంత రుతువు ఆగమనం వనానికే కాదు, జీవనానికి సంతసమే... వనంలో తరులు చివురులు తొడుగుతాయి. జీవనంలో కొత్త ఆశలు చిగురిస్తాయి. కొమ్మల్లో కోయిల కూకూలు... గుమ్మాల్లో బంధుమిత్రుల పలకరింపులు.. కొత్త కుండలోని షడ్రుచుల ఉగాది పచ్చడికి.. పంచాంగంలోని గ్రహగతులు. పురోగతి సాధించడానికి పురిగొల్పుతాయి.



## దేవనకొండలో మొరాయించిన జియో సిగ్నల్స్..

– ఇబ్బందులు పడిన జియో వినియోగదారులు

**దేవనకొండ, మార్చి 19, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండలో జియో టవర్ సమస్య తలెత్తడంతో గురువారం మధ్యాహ్నం 2;30 గంటల నుంచి సిగ్నల్స్ లేక జియో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కోతుల సమస్య వల్ల ఈ సమస్య తలెత్తిందని జియో యాజమాన్యం తెలిపింది. సిగ్నల్స్ పనిచేయకపోవడంతో జియో వినియోగదారుల అవస్థలు పడ్డారు. త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని వినియోగదారులు కోరుతున్నారు.

## మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పంచాంగ శ్రవణం

– పంచాంగ శ్రవణంలో పాల్గొన్న భక్తులు



**గడివేముల, మార్చి 19, ప్రభాతవార్త;** మండలవ్యాప్తంగా ఉగాది పండగను పురస్కరించుకుని గురువారంనాడు అని గ్రామాల్లో ఆయా గ్రామాల అర్చకులు పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. గడివేముల మండలంలోని గిగరేవుల గ్రామంలో శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు శ్యాంసుందర్‌శర్మ పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శ్రీ పరాభవ నామ స ంవత్సరం ఉగాది పంచాంగ శ్రవణంలో భాగంగా ఏ రాశి వారికి మేలు జరుగుతుందో ప్రజలకు వివరంగా తెలియజేశారు. ప్రజలు తమ భవిష్యత్‌కు సంబంధించి ఆదాయం, వ్యయం, రాజపూజ్యం, అవమానాలు గురించి అర్చక స్వాములవారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతర సందర్భంగా ఏర్పాట్లు పరిశీలన



**గడివేముల, మార్చి 19, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ మూల పెద్దమ్మ మహా జాతర సందర్భంగా ఆలయ ఏర్పాట్లను భక్తులకు అందించే సౌకర్యాల గురించి గురువారం టీడీపీ నాయకులు దేశం నరేంద్రరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ గ్రామాల నుంచి వచ్చేటువంటి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని, ఉచిత తాగునీటి సదుపాయం కూడా కల్పించడం జరిగిందన్నారు. అనంతరం వారు గడివేముల శ్రీ మూల పెద్దమ్మ అమ్మవారిని దర్శించుకుని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవలని ఆలయ కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు దేశం శివనాగిరెడ్డి, దేశం సంజీవరెడ్డి, దుబ్బ శ్రీనివాస్‌రెడ్డి, బావిరెడ్డి, సుబ్బారెడ్డి, కార్యకర్తలు, యువకులు మహేష్, రాజు, ప్రసాద్, అన్వర్‌బాషా, వినోద్, కిట్టు, శివ, మౌలాలి, వలీ తదితరులు పాల్గొన్నారు.


## సుంకులమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**వెల్దుర్తి, మార్చి 19, ప్రభాతవార్త :** ఉగాది పండుగను పురస్కరించుకుని గురువారం వడ్డగేరి సుంకులమ్మ అమ్మవారికి వడ్డెర కులస్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. మహిళా భక్తులు సైతం పల్లకిని మోశారు. నేడు అమ్మవారికి బోనాలు... వడ్డగేరి సుంకులమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం వేకువజామున జలాభిషేకం చేస్తారన్నారు.ముందుగా ఎస్సీ కాలనీలో మారెమ్మ అమ్మవారికి బోణాలు సమర్పించి అనంతరం వడ్డగేరి సుంకులమ్మ అమ్మవారికి ప్రతి ఇంటి నుంచి మహిళలు పెద్ద ఎత్తున హాజరై బోనాలు సమర్పిస్తారన్నారు. వెల్దుర్తి మండలం లో ఘనంగా ఉగాది పరాభవనామ నూతన సంవత్సర వేడుకలు... వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీ పరాభవ నామ ఉగాది నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ప్రధాన ఆలయాల్లో వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ వేకువజామున నుంచే భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై వారి మొక్కులు తీర్చుకున్నారు.స్వామి అమ్మవార్లకు అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేశారు. ఉగాది పండుగ (నూతన సంవత్సరాది )వేడుకలు గ్రామ గ్రామాన జరుపుకున్నారు.ఉగాది పచ్చడి చేసుకొని ఇరుగుపొరుగు వారికి పంచిపెట్టారు.పిండి వంటలు చేసుకుని ఆరగించారు. వెల్దుర్తి పట్టణంలోని రామాలయంలో వేదపండితులు యార్లపాటి శ్రీధర్ శర్మ పంచాంగ శ్రవణం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ బొమ్మన దశరథరామిరెడ్డి, బొమ్మన రాజశేఖర్ రెడ్డి, గ్రామస్తులు మురళిగౌడ్,ఎల్లయ్య ఆచారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ విడుదలతో.. మాట నిలబెట్టుకున్న నారా లోకేష్..!

– తెలుగు యువత అధ్యక్షులు ఎస్ అబ్బాస్



**కర్నూలు హాస్పిటల్, మార్చ్ 19, ప్రభాతవార్త :** నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ నారా లోకేష్ జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయడం అభినందనీయమని తెలుగు యువత కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు ఎస్. అబ్బాస్ తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ముందు నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ యువతకు ఇచ్చిన హామీ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. గతంలో వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్‌పై హామీలు ఇచ్చినా ఉద్యోగాల భర్తీ జరగక నిరుద్యోగులకు నిరాశ మిగిలిందని విమర్శించారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 16 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయడంతో పాటు పోలీస్ ఉద్యోగాల నియామకాలు చేపట్టిందని వివరించారు. తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా పదివేలకుపైగా ఉద్యోగాల కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం యువతకు కానుకగా పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని యువతి యువకులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

## కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**మంత్రాలయం, మార్చి 19, ప్రభాతవార్త;** మండలంలోని మాధవరం చెక్‌పోస్టు వద్ద గురువారం వాహనాల తనిఖీ చేస్తుండగా కోడుమూరు పట్టణానికి చెందిన సురేష్ అనే వ్యక్తి గిల్సుగూరు నుంచి మాధవరం చెక్‌పోస్టు మీదుగా 96 కర్ణాటక మద్యం ఒరిజినల్ ఛాయిస్ విస్కీ మద్యం ప్యాకెట్లను తరలిస్తూ పట్టుబడ్డాడని ఎక్సైజ్ సీఐ ప్రసాద్‌రావు తెలిపారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యం తరలించినా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 25వ తేదీ నుంచి పేద విద్యార్థులకు ఉచిత కోచింగ్

– ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కరస్పాండెంట్ దైవాధీనంరెడ్డి



**ఆదోనిలీగల్, మార్చి 19, ప్రభాతవార్త;** ఆదోని ఆర్ట్ ్స అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో ఇంటర్ పూర్తి చేసి ఏపీ ఈఏపీసెట్‌కి దరఖాస్తు చేసుకున్న పేద, మధ్య తరగతి విద్యార్థినీ, విద్యార్థులు దృష్టిలో ఉంచుకుని 40 రోజుల షార్ట్ టర్ ్మ కోచింగ్‌ను ఈనెల 25వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ దైవాధీనంరెడ్డి బుధవారం తెలిపారు. అందుకు సంబంధించిన కరపత్రాలను అధ్యాపకులతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దైవాధీనంరెడ్డి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణలో సిలబస్ పూర్తి చేయడం, వారాంతపు పరీక్షలతో విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగుపరిచి తదుపరి ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీలలో ఉన్నత విద్యను అభ్యసించేవిధంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆదోని చుట్టుపక్కల గ్రామాల విద్యారు ్థకు తర్ఫీదు ఇవ్వడం, ఈ షార్ట్ టర్ ్మ కోచింగ్ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఎక్కువ ఖర్చు లేకుండా నామమాత్రపు రుసుము చెల్లించి ఈ తర్ఫీదు పొందవచ్చన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థినీలకు ఈ 40 రోజుల కాలానికి హాస్టల్ సదుపాయం కూడా ఉందని ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యుగంధర్‌రెడ్డి, బాలస్వామి, అధ్యాపకులు పాల్గొన్నారు.


## పూజారికి ఉత్తమ సేవ పురస్కారం



**హొళగుంద, మార్చి 19, ప్రభాతవార్త;** రాష్ట్రంలో ప్రత్యేకతను చాటుకుంటున్న దేవరగట్టు ఆలయ పూజారి బన్ని ఉత్సవంలో కార్ణీకం (భవిష్యవాణి) వినిపించే స్వామి గిరి మల్లయ్యస్వామిని గురువారం మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ సిరి ఘనంగా సత్కరించారు. గిరిమల్లయ్యస్వామి దేవరగట్టు ఆలయ పూజారిగా అంకితభావంతో విధులు నిర్వహిస్తూ స్వామివారికి విశిష్ట సేవలు అందిస్తున్ననందుకు గానూ ఈ ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికైనట్లు ఆలయ పూజారులో ఒకరైన మనోహర్‌స్వామి తెలిపారు. గురువారం కర్నూలులో గిరిమల్లయ్యస్వామికి మర్యాదపూర్వకంగా శాలువా కప్పి ఫల, పుష్పా, వస్త్రాలు అందించి సత్కరించినట్లు ఆయన వెల్లడించారు. గిరిమల్లయ్యస్వామికి ఈ ఉత్తమ సేవా పురస్కారం పొందడం పట్ల నెరణికి గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అభినందించారు.

## బీజీహళ్లిలో ఘనంగా శ్రీ రామమ్మవ్వ రథోత్సవం

– రథోత్సవంలో పాల్గొన్న ఆలూరు టీడీపీ మాజీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ



**హొళగుంద, మార్చి 19, ప్రభాతవార్త;** మండలంలోని బొమ్మన గుండెనహళ్లి (బీజీ హళ్లి) గ్రామంలో గురువారం శ్రీ రామమ్మ అవ్వ రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉగాది పండగను పురస్కరించుకుని అమ్మవారికి భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు టీడీపీ మాజీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ పాల్గొన్నారు. పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో ప్రతి ఇంట సంతోషం, ప్రతి గ్రామంలో అభివృద్ధి తీసుకురావడం తన బాధ్యత తని తెలిపారు. ప్రజల నమ్మకమే మా శక్తి, వారి ఆశలే మా రాజకీయ దిశ అని తెలిపారు. ఆలూరు ప్రజల అభివృద్ధికి మా పోరాటానికి ఆరంభమని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెల్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు పెన్షన్ మంజూరు చేయాలి

: 25 వేల కుటుంబాలు రుణపడి ఉంటాయి

**డోన్, మార్చి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జర్నలిస్టులకు పెన్షన్ మంజూరు చేయాలని సీనియర్ జర్నలిస్ట్ నాగరాజు గురువారం ఒక ప్రకటనలో కోరారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలలో ఒక్కొక్కటి అమలుపరుస్తూ చెప్పిన హామీలను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తున్నారు. మహిళలకు, దివ్యాంగులకు ఫ్రీ బస్సు ఏర్పాటు చేసి ప్రజలకు మరింత చేరువయ్యారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. తమిళనాడు రాష్ట్రంలో జర్నలిస్టులకు పెన్షన్ ను ఇచ్చి అదుకుంటున్నారు. జర్నలిస్టు మృతి చెందితే వారి కుటుంబానికి కూడ తమిళనాడు ప్రభుత్వం పెన్షన్ ఇచ్చి అండగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. అదేవిధంగా అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులందరికీ ముఖ్యమంత్రి సమగ్ర వైద్య బీమా పథకం కింద జర్నలిస్టులకు ఆరోగ్య భద్రతను కల్పిస్తున్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాలలో 25 వేల మంది జర్నలిస్టులు ఉంటారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జర్నలిస్టులకు ప్రత్యేక పథకం ద్వారా ఆదుకోవాలని కోరారు. జర్నలిస్టులు దినదిన గండంగా విధులను చేస్తూ జీతాలు లేక ఇబ్బందులకు గురవుతున్న జర్నలిస్ట్ లపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి సారించి జర్నలిస్టులను ఆదుకుంటే జర్నలిస్టుల కుటుంబాలు రుణపడి ఉంటాయని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు.

## శ్రీపండిత బుట్టే వీరభద్ర దైవజ్ఞ.. పంచాంగ శ్రవణం

**(మొదటి పేజీ తరువాయి ) :** నిర్వహించారు. అనంతరం కలెక్టర్, కార్యనిర్వహణాదికారి దేవస్థానం తరుపున ఆస్థాన సిద్ధాంతి శ్రీపండిత బుట్టేవీరభద్ర దైవజ్ఞ వారిని సత్కరించి పంచాంగ పఠానానికి ఆహ్వానించారు. తరువాత ఆస్థాన సిద్ధాంతి శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస ్కరించుకోని విశేషాలను వివరించారు. ఈ సందర ్భంగా వారు మాట్లడుతూ ఈ సంవత్సరం మంచి వర్షాలు కురుస్త్ాయన్నారు. దేశం సుభిక్షంగా ఉంటారన్నారు. మన సైన్యం యొక్క పాలవము వృద్ధిపోందుతుందన్నారు. కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాల పాలన ప్రజారంజకంగా ఉంటుందన్నారు. ఈ సంవత్సరం భారతదేశంలో ఎటువంటి గ్రహణములు కనపడవన్నారు. ఈ సంవత్సరం యమునా నదికి పుష్కరాలు వస్తాయన్నారు.

## నందవరం శ్రీ చౌడేశ్వరి జ్యోతి.. బ్రహ్మోత్సవాలు.. ప్రారంభం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఆలయ సహాయ కమిషనర్, ముఖ్య కార్యనిర్వహణాధికారి నల్లకాలువ శ్రీనివాసులురెడ్డి మరియు చైర్మన్ పి. నాగార్జునరెడ్డి తెలిపారు. బుధవారం మీడియాతో వారు మాట్లాడుతూ, అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని ఉత్సవాలను విజయవంతం చేస్తామని చెప్పారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ పీవీ నాగార్జునరెడ్డి, పాలక మండలి సభ్యులు, విద్యుత్, పోలీస్, ఆరోగ్య, అగ్నిమాపక శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై చర్చించినట్లు వెల్లడించారు. లక్షలాదిగా వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, ఏడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. మార్చి 19 నుంచి 25 వరకు ఉత్సవాలు భక్తుల కోరికలు తీర్చే మహిమాన్వితురాలిగా ప్రసిద్ధి చెందిన నందవరం చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు మార్చి 19 నుంచి 25 వరకు జరుగనున్నాయి. ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా భక్తులు భారీగా తరలివస్తారు. తొగట వీరక్షత్రియుల జ్యోతుల ప్రదర్శన ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఉత్సవాల కార్యక్రమాలు: మార్చి 19: ఉదయం అంకురార్పణ పూజలు, సాయంత్రం పన్నేరపు బండ్ల తిప్పు కార్యక్రమం మార్చి 20: శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామి కల్యాణోత్సవం, గ్రామోత్సవం మార్చి 21: సాయంత్రం అమ్మవారి రాయభార మహోత్సవం మార్చి 22: రాత్రి 12 గంటలకు దిష్టి చుక్క కార్యక్రమం, అనంతరం జ్యోతి మహోత్సవం మార్చి 23: సాయంత్రం రథోత్సవం ప్రారంభం మార్చి 24: రథోత్సవం తిరుగు ప్రయాణం మార్చి 25: వసంతోత్సవంతో ఉత్సవాల ముగింపు జ్యోతి ఉత్సవం ప్రధాన ఆకర్ష ణఉత్సవాల్లో భాగంగా మార్చి 22 అర్ధరాత్రి జరిగే జ్యోతి మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా తొగట వీరక్షత్రియులు పెద్ద సంఖ్యలో నందవరం గ్రామానికి చేరుకుంటారు. గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం సమీపం నుంచి భక్తులు గోధుమ పిండి, నెయ్యి, బెల్లంతో తయారు చేసిన జ్యోతులను తలపై మోసుకుంటూ భక్తి గీతాలు ఆలపిస్తూ నృత్యంతో అమ్మవారి ఆలయానికి చేరుకుంటారు. ఆలయం ఎదుట ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో భక్తులు జ్యోతులతో నడిచి వెళ్లి తమ భక్తిని చాటుకుంటారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లిస్తారు. సుమారు 600 నుంచి 800 వరకు జ్యోతులు భక్తులు సమర్పిస్తారని అంచనా. ఈ మహోత్సవాన్ని వీక్షించేందుకు భారీగా భక్తులు తరలివస్తారని ఆలయ కమిటీ తెలిపింది. భక్తులకు అన్ని సౌకర్యాలు: ఆలయ కమిటీ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్, భద్రత తదితర అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ వెల్లడించింది.

## ప్రజలు భక్తి శ్రద్ధలతో.. గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు



**పగిడ్యాల, మార్చి 19,ప్రభాతవార్త :** శ్రీపరాభవనామ సంవత్సరం ఉగాదిపండుగ సందర్భంగా గురువారం ప్రజలు భక్తి శ్రద్ధలతో సుంకులమ్మ, ఎల్లమ్మ ఆలయాలకు మహిళలు కుటుంబసభ్యులతో వెళ్లి ప్రత్యేకపూజలు చేశారు. వృభ రాజములను అలంకరించుకుని భజాభ జంత్రీలతో కుభం ఎత్తుకొని మహిళలు ఊరేగింపుగా వెళ్లి సుంకులమ్మకు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో బండలాగుడు పోటీలకు వృషభరాజములను పోషిస్తున్న సుధాకర్‌గౌడు ప్రతి ఉగాధి పండుగ సందర్భంగా 30మందికి నూతన వస్త్రాలను అందజేయడం విశేషం. సుధాకరగౌడును పలువురు అభినందించారు. మండల పరిధిలోని నెహ్రూనగర్, పాతకొండ ప్రాగటూరు, కొత్త ముచ్చుమర్రి, పాత ముచ్చుమర్రి, వనములపాడు, ఆంజనేయనగర్, బీరవోలు, సంకిరేణిపల్లె, పగిడ్యాల, లక్ష్మాపురం, పడమర ప్రాతకోట, తూర్పు ప్రాతకోట, ఎన్.గణపురం, ఎం.గణపురం, రైతుపల్లె గ్రామాలలోని గ్రామదేవతలు సుంకులమ్మ, ఎల్లమ్మ ఆలయాలకు వెళ్లి తమ మొక్కుబడులు చెల్లించి ప్రత్యేకపూజలు చేశారు. మహిళలు అత్యధిక సంఖ్యలో ఆలయాలకు వెళ్లడంతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి. శ్రీపరాభవనామ తెలుగు సంవత్సరమైన ఉగాదిపండుగ సందర్భంగా బందుమిత్రులకు, స్నేహితులకు ఒకరినొకరు పరస్పరం శుభాకాంక్షలు తెలుగుపుకున్నారు.




## మైపర్‌లో ఉగాది సందర్భంగా రియల్ టైమ్ ఇంటర్న్‌షిప్2.0 ప్రారంభం




**కర్నూలు విద్య, మార్చి 19, ప్రభాతవార్త:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలోని మదర్‌థెరిసా ఇన్‌స్టిట్యూట్ అఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (మైపర్)లో రియల్ టైమ్ ఇంటర్న్‌షిఫ్2.0 (క్లినికల్ స్కిల్స్ డెవలప్‌మెంట్ ఇంటర్న్‌షిప్) అనే వినూత్న కార్యక్రమాన్ని బి ఫార్మా -25 బ్యాచ్ విద్యార్థుల కోసం ప్రారంభించారు. ఈకార్యక్రమాన్ని వ్యవస్థాపక డైరెక్టర్ డా.ఏ సతీష్, అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమం విద్యార్థుల అకాడమిక్ పరిజ్ఞానం, వాస్తవ క్లినికల్ అనుభవం మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టకున్నారు. ఈఇంటర్న్‌షిఫ్ ద్వారా విద్యార్థులు తమ సైద్ధాంతిక జ్ఞ ్ఞానాన్ని అసుపత్రి వాతావరణంలో అన్వయించుకోవడం, రోగుల పరిస్థితులను పరిశీలించడం, విశ్లేషణా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమం మూడువారాల పాటు కొనసాగే సుదీర్ఘ అనుభవాత్మక శిక్షణగా రూపొందించబడింది. ఈకార్యక్రమాన్ని డా.పి.సికిందర్ బాబా సమన్వయం చేస్తున్నారు. ఇది మైపర్ సంస్థ విద్యార్థుల్లో నైపుణ్యాధారిత విద్యను, వృత్తి నైపుణ్యాలభివృద్ ్ధని ప్రోత్సహించడంలో ఒక ముఖ్యమైన ముందడుగు వేసింది.

## ఘనంగా ఉగాది వేడుకలు



**రుద్రవరం, మార్చి 19, ప్రభాతవార్త:** మండల కేంద్రం రుద్రవరంతో పాటు మండలలోని పలు గ్రామాల్లో వెలసిన ఆలయాల్లో పరాభవనామ సంవత ్సర ఉగాది పండుగను పురస్కరించుకొని అయా గ్రామాల్లో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం సాయంత్రం పడమటి వీధిలో గల ప్రతాపరుద్ర ఆంజనేయస్వామి భక్తులు అమవాస్య పర్వదినాన దరి ్శంచుకోవడం అనవాయితీగా వస్తుంది, ఆ ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారణాసి గోపిశర్మ దర్శనార్థం వచ్చిన భక్తాదులందరికి పంచాగశ్రవణం నిర్వహించి చైత్రమాసం శుక్లపక్షం పాండ్యమి రోజున ఆ విధాత ఈజగత్‌ను సృష్టించాదని ప్రజలు నమ్ముతున్నారని ఆయన అన్నారు.

## సద్దులపేటలో దొంగలు హల్‌చల్



**నంద్యాల, మార్చి 19, ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలోని దొంగలు హల్‌చల్ చేశారు అక్కడున్న ఆటో గ్యారేజిలో రూ 20000 విలు చేసే సామాగ్రిసీ ఎత్తుకుని వెళ్లారు అందులో బ్యాటరీ,టైర్ స్పీకరు పలు సామాన్లు దొంగిలించుకుని పోయారని బాదితులు తెలిపారు.

# రసాయకము వద్దు.. ప్రకృతి వ్యవసాయం ముద్దు.. అర్థికాబివృద్దికి కొత్త బాట..!




**నంద్యాల, మార్చి 19,ప్రభాతవార్తప్రతినిధి :** రసాయక ఎరువులు, క్రిమిసంహారిక మందులంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న పని అయిన కూడా దానిని వల్ల ప్రయోజనము లేదుకాని అర్థిక బారముతో రైతులు అప్పుల పాలౌవుతున్న తరుణంలో చాగలమర్రి మండలంలో ఒక్కొక్క గ్రామంలో ప్రకృతి వ్యవసాయానికి రైతులు స్వాగతము పలుకుతున్నారు. మొన్న బాషా. నేడు అదే మండలంలో చక్రవర్థుపల్లిలోని జయరామిరెడ్డి నంద్యాల జిల్లా చాగలమర్రి మండలంలోని చక్రవర్థుపల్లి గ్రామంలో జయరామిరెడ్డి అనే రైతులు రసాయన క్రిమిసంహారిక మందులు వాడి అప్పుల పాలు అయి ప్రకృతి వ్యవసాయపై మక్కువ చూపి నేడు అర్థికంగా నిలబడ్డారు అయనను కలిసిన ప్రబాతవార్తప్రతినిధిలో జయరామిరెడ్డి అనుభవాలు పంచుకున్నారు. తాను రసాయనఎరువులు, క్రిమిసంహాకిరి మందులతో విసుగు ఎత్తి చివరకు ప్రకృతి సేద్యము చేస్తు ఇక్కడున్న కొంతమంది రైతులకు అదర్శంగా నిలుస్తున్నాని చెబుతున్నారు. తనకు ఉన్న 6 ఎకరాల పొలంలో ప్రకృతి సేద్యము సాదించిన విజయాలు గురించి చెబుతూ..

**కష్టాల నుండి ప్రకృతి మార్గనికి ::** తాను వ్యవసాయం చేస్తున్న ప్రారంభములో రసాయనికి ఎరువులు, పురుగుల మందుల వాడ ౕకముతో అనేకఅర్థిక ఇబ్బందులు పడ్డానన్నారు. అదిక ఖర్చులు భూసారంతగ్గడము తక్కువ దిగుబడులు తనను నిరాశలోకి నెట్టాయాన్నారు. ఈ పరిస్తితుల్లో 2016 కమ్యునిటి రిసోర్సు పర్సన్ సిద్దయ్యతనకు ప్రకృతి వ్యవసాయం గురించి పరిచయము చేశారు. అనంతరము పద్మశ్రీ అవార్డు గ్రహిత సుబాస్ పాలేకరీ గుంటూరు లో నిర్వహించిన తొమ్మిది రోజుల శిక్షణలో పాల్గొని బీజామృతం ఘన ద్రవ జీవామృతాలు మరియు మరియు ప్రకృతి వనరులతో కషాయాలు తయారీ వాటి వినియోగంపై పూర్తి అవగాహణ పొందాను అన్నారు. అశిక్షణ తనకు జీవితమును ఒక మలుపు తిప్పిందన్నారు.

**అద్భుతమైన ఫలితాలు, అర్థికాబివృద్ధి ::** రసాయన మందులు వాడే సమయంలో 1.75 ఎకరాలలో నిమ్మ,సజ్జ సాగు చేస్తున్న సమయంలో వరుస నష్టాలు రావడముతో నిమ్మతోట తొలగించానిన చెప్పారు. అయితే సిఅర్పి సిద్దయ్య సూచనలు ప్రకారము 2017 లో కేవలము ఒక నాటు అవుతో ప్రకృతి వ్యవసాయం మొదలు పెట్టాను 200 నిమ్మ చెట్లకు ఒక్కొక్క చెట్టుకు 5కిలోల చోపున ఘన జీవామృతం వేశానని అలాగే ప్రతి 10 రోజులకు ఒక సారి ద్రవజీవామృతం 50లీటర్ల చెప్పున పిచ్చికారి చేశాను పురుగు మరియు తెగుల్లు నివారన కొరకు అగ్నాస్త్రం బ్రహ్మాస్త్రం అరు లీటర్లు వాడాను, ఈ విదముగా పంటలపై ప్రకృతి వ్యవసాయ పద్దతులు అనుసరించి అద్భుతమైన ఫలితాలు సాదించాను కేవలము రూ 50000 పెట్టుబడితో నిమ్మ పంట ద్వారా రూ 336000,సజ్జ పంట ద్వారా రూ 4000 అదాయాన్ని పొందాను..

**వినూత్న పద్దతులు ::** ఎ గ్రోడి మాడల్ 5 లేయర్ మోడల్ తాను కేవలము నిమ్మ తోటలకే పరిమితము కాలేదన్నారు. 2018లో 3 సెంట్ల విస్థీర్ణంలో 36ఇంటు 36 మోడల్న్ (5లేయరు మోడల్) ప్రారంబించాను. ఇందులో మామిడి, జామ, బొప్పాయి, క్యారెట్, బీట్‌రూట్ ,ముల్లంగి వంటి దుంప తీగ జాతి కూరగాయలు అకుకూరలు మొక్కలను సాగు చేస్తున్నామని చెప్పారు. ఈ పంటలకు తమ కుటుంబ అవరాలకు ఉపయోగించుకుంటూ మిగిలిన వాటిని గ్రామంలో ఉచితంగా పంపినీ చేసి ప్రకృతి వ్యవసాయంపట్ల అసిక్తి పెరిగేలా చేశాను ఇపుదు తాను ఎనీ టైం ఎటియంఅన్నారు.మోడల్ కూడా నిర్వమిస్తున్నాను 25సెంట్ల భూమిలో 10 రకాల కూరగాయలు, 5 రకాలు అకుకూరలు పూలమొక్కలు సాగు చేస్తూ ప్రతివారము రూ 35000 అదాయం పొందుతు న్నాను. ఇది నిరంతర అదాయాన్ని అందిస్తుంది.

**సమాజానికి సేవ ::** 2019లో తొటి రైతులకు సహకరించేందుకు నన్ను ఒక నాన్ పెస్టిసైడ్ మేనేజ్‌మెంటు (యస్‌పియం) దుఖాణాన్ని ప్రారంబించాను ఇక్కడ తాను ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను తక్కువ ధరకు అందిస్తూ రసాయానిక వ్యవసాయం నుండి ప్రకృతి వ్యవసాయాలోకి మారడానికి రైతులకు సహాయం చేస్తున్నారు. తన సేవలను గుర్తించిన అదికారులు మొదట ఐసిఅర్‌పి అ తరువాత యూనిట్ ఇన్‌చార్జిగా ప్రస్తుతం జిల్లా మోడల్ మేకర్ ట్రైనీగా పదొన్నతి కల్పించారు.

**భవిషత్తు ప్రణాళిక ::** ప్రస్తుతము తాను అరు ఎకరాల భూమిలో వివిదవంటల సమగ్ర వ్యవసాయాన్ని చేస్తున్నాను. నాల్గు ఎకరాలల్లో పామ్ అయిల్ ,అరటి, మొక్క జొన్న అకుకూరలు, పెసర్లు అలసందలు, మినుములు, నవ్వులు వంటి





పంటలను సాగు చేస్తు ఏటా రూ 2,60000 నికర అదాయం పొందుతున్నాను. అదనముగా 1.75 ఎకరాల్లో ఏ గ్రేడి ప్రకృతి వ్యవసాయ మోడల్ అమలు చేస్తూ ప్రదాన పంటగా నిమ్మను సాగు చేస్తున్నాను ఈ తోటలో మామిడి,జామ, సపోటా, సీతాపలం బొప్పాయి. నేరేడు,అముదము ,పసుపు ,చెరకు బంతిపూల మొక్కలను సాగు చేస్తూ ఏటా రూ 360000 నికర అదాయము పొందుతున్నాను. ఇదే కాకుండా తను 25 సెంట్లలో ఎటియం మోడల్న్ ఏర్పాటు చేసి కూరగాయలు మరియు అకుకూరలను నిరంతరము ఉత్పత్తి చేస్తున్నాను దీనితో పాటు డైరీ ఫామ్ నిర్వహిస్తూ ఎరువుల కోసం అవులను పోషిస్తున్నాను భవిషత్తులో మరింత భూమిని కౌలుకు తీసుకుని ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలని ,పాఠశాలలు ,వసతి గృహాల్లో కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసి రసాయన రహిత అహారం గురించి పిల్లలకు అవగాహణ కల్పించాలని తన లక్ష్యమని చెప్పారు. రైతు జయరామిరెడ్డి కృసి పట్టుదల సమాజానికి అయన అందిస్తున్న సేవలు అందరికీ అదర్శం అయన ప్రయాణం ప్రకృతి వ్యవసాయం ద్వారా అర్థికంగా పర్యావరణ పరంగా నిలదొక్కుకోవచ్చని నిరూపిస్తోంది మీరు ఎందుకు రసాయనానిక స్వప్టి ఎందుకుయపలుక కూడదో మీరే గ్రహించండి.

# వేసవి వేడి పెరిగేకొద్దీ.. కొబ్బరి బొండాలకు భారీ గిరాకీ..!

**: దాహం తీర్చే సహజ పానీయం వైపు ప్రజల మొగ్గు**

**: బనగానపల్లెలో జోరుగా కొబ్బరి బొండాల వ్యాపారం**



**బనగానపల్లె, మార్చి 19 ప్రభాతవార్త :** వేసవికాలం ప్రారంభం కావడంతో భానుడి ప్రతాపం రోజురోజుకు పెరుగుతోంది. పెరుగుతున్న ఎండ తీవ్రతతో ప్రజలు దాహం తీర్చుకోవడానికి సహజ పానీయాలవైపు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో బనగానపల్లె పట్టణంలో కొబ్బరి బొండాలకు భారీ గిరాకీ ఏర్పడింది. శరీరాన్ని చల్లబరచే సహజ పానీయం కావడంతో కొబ్బరి బొండాల నీటిని ప్రజలు ఎక్కువగా వినియోగిస్తున్నారు. పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో కొబ్బరి బొండాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా బనగానపల్లె పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన అంగళ్ళ వద్ద రోజంతా ప్రజల రద్దీ కనిపిస్తోంది. ఉదయం నుంచే ప్రజలు బొండాలను కొనుగోలు చేసేందుకు తరలివస్తున్నారు. ఒక్క బొండా రూ.60 - లీటర్ కొబ్బరి నీరు రూ.150 ప్రస్తుతం వ్యాపారులు ఒక్కొక్క కొబ్బరి బొండాను రూ.60 చొప్పున విక్రయిస్తున్నారు. అలాగే ఒక లీటరు కొబ్బరి బొండా నీటిని రూ.150కు విక్రయిస్తున్నారు. ధర కొంత ఎక్కువగా ఉన్నప్పటికీ ఎండ తీవ్రత కారణంగా ప్రజలు కొనుగోలు చేయడంలో వెనుకాడటం లేదు. వేసవి వేడి పెరిగేకొద్దీ కొబ్బరి బొండాలకు డిమాండ్ మరింత పెరుగుతోందని వ్యాపారులు చెబుతున్నారు.బనగానపల్లె ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డాక్టర్ ఉమాదేవి కొబ్బరి నీటి ప్రయోజనాలు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది కనిజ లవణాలు సమృద్ధిగా అందిస్తాయి అలసటను తగ్గించడంలో సహాయపడుతుంది జీర్ణ క్రియను మెరుగుపరుస్తుంది ఆరోగ్యానికి మేలు చేసే సహజ పానీయం కొబ్బరి బొండాల నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వైద్య నిపుణులు డాక్టర్ ఉమాదేవి తెలిపారు. వేసవికాలంలో శరీరాన్ని చల్లబరచడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. శరీరంలో తగ్గిపోయే ఖనిజ లవణాలను భర్తీ చేసి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది. అలాగే అలసటను తగ్గించడంలో కూడా కొబ్బరి నీరు సహాయపడుతుంది. చిన్నా పెద్దా అందరికీ ఇష్టమైన పానీయం వేసవికాలంలో చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కొబ్బరి బొండాల నీటిని తాగుతున్నారు. ముఖ్యంగా ఎండలో బయట పనిచేసే కార్మికులు, ప్రయాణికులు, విద్యార్థులు దాహం తీర్చుకోవడానికి కొబ్బరి బొండాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు. సహజ పానీయం కావడంతో ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదనే నమ్మకం ప్రజల్లో ఉంది.కొబ్బరి బొండాల వ్యాపారి భావేసవికాలంలో కొబ్బరి బొండాలకు మంచి డిమాండ్ ఉంటుంది. ప్రస్తుతం ఒక్కొక్క బొండాను రూ.60కి, లీటర్ కొబ్బరి నీటిని రూ.150కి విక్రయిస్తున్నాం. ఎండ ఎక్కువగా ఉన్న రోజుల్లో అమ్మకాలు మరింత పెరుగుతున్నాయి.



# బనగానపల్లె మండలంలో.. వైభవంగా ఉగాది వేడుకలు..!

**: నందవరంలో వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు : భక్తులతో కిటకిటలాడిన గ్రామదేవతల ఆలయాలుయాగంటి : క్షేత్రంలో అలరించిన పంచాంగశ్రవణం**



**బనగానపల్లె, మార్చి 19, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలో తెలుగువారి నూతన సంవత్సరాది శ్రీ పరాభవ ఉగాది వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని పంచాంగానికి, దేవతలకు నైవేద్యం చేసి పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది సందర్భంగా ఆయా గ్రామాల్లోని పొలిమేరల్లో కొలువైన గ్రామదేవతలు సుంకులమ్మ, పోచమ్మ, పోలేరమ్మ, మార్తమ్మల ఆలయాల్లో పూజలు చేయటం ఆనవాయితీ. ప్రతియేట ఉగాది రోజున ప్రారంభమయ్యే మండలంలోని నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. యాగంటిలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన పంచాంగశ్రవణం భక్తులను అలరించాయి. బనగానపల్లె పట్టణంలోని సుంకులమ్మ,మార్తమ్మ, బాట సుంకులమ్మ అమ్మవార్ల ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. తెల్లవారుజాము నుంచి భక్తులు అమ్మవారి ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. సుంకులాపరమేశ్వరి, తెలుగుపేటలోని మార్తమ్మ దేవస్థానాల్లో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.సర్వాలంకార భూషితురాలైన అమ్మవారిని ఉగాది రోజు దర్శించుకుంటే సర్వశుభాలు జరుగుతాయి అని భక్తులు నమ్ముతారు. పట్టణ ప్రజలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని అమ్మవారిశాల, బ్రహ్మంగారి మఠం,అచ్చమాంబ మఠం, ఆంజనేయస్వామి, సాయిబాబా అలయాల్లోకూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు చేశారు. ఆయా ఆలయాల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నందవరంలో వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలుమండలంలోని నందవరం గ్రామంలో కొలువైన శ్రీ కాశీ విశాలాక్షి ప్రతిస్వరూపమైన శ్రీ చౌడేశ్వరిదేవి దేవస్థానంలో ప్రతియేటా ఉగాది నుంచి అమ్మ వారికి యేదురోజులు పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. గురువారం వేకువజామునుంచే అమ్మ వారికి ఆలయవంశపార్యంపర అర్చకులు,వేదపండితులు ప్రత్యేక పూజలుచేశారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచన, అంకురార్పణ, పంచాగ శ్రవణము సాయంత్రం బోనాల సమర్పణ, పన్నేరపు బండ్లు త్రిప్పుట, ప్రాకార రథోత్సవం దేవస్థానం సహాయ కమిషనర్ ఎన్ శ్రీనివాసులు రెడ్డి,చైర్మన్ పి నాగార్జునరెడ్డిల ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి.ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమా మహేశ్వరస్వామి దేవస్థానంలో ఉగాది సందర్భంగా ఆలయ ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ బండి మోళేశ్వరరెడ్డి పాలకమండలి ఆధ్వర్యంలో ఉదయం పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు.



# నేడు బేతపల్లి గ్రామానికి ఎమ్మెల్యే రాక

**దేవనకొండ, మార్చి 19, ప్రభాతవార్త;** మండలంలోని బేతపల్లి గ్రామంలో శుక్రవారం జరిగే శ్రీ సుంకులమ్మ, మారెమ్మ ఊరు దేవర కార్యక్రమంలో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి పాల్గొంటారని వైఎస్సార్సీపీ దేవనకొండ మండల కన్వీనర్, జెడ్పీటీసీ రామకృష్ణ(కిట్టు) గురువారం తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, మండల కమిటీ సభ్యులు పాల్గొనాలని కోరారు.

# జి.ఎర్రగుడిలో ఘనంగా.. దేశపు ఎద్దుల బల ప్రదర్శన



**తుగ్గలి,మార్చి 19,ప్రబాతవార్త:** మండల కేంద్ర పరిదిలోని జి.ఎర్రగుడి గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురష్కారించుకొని గ్రామ పెద్దల ఆద్వర్యంలో దేశపు ఎద్దుల బల ప్రదర్శన (బండలాగుడు పోటీలు) అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. మన సంస్కృతీ సాంప్రదాయాలను ప్రతిబింభించేలా నిర్వహించిన ఈ పోటీలను చూసేందుకు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలి వచ్చారు. ఈ బల ప్రదర్శనలో వివిధ గ్రామాల నుండి మొత్తం 8 జతల దేశపు ఎద్దులు పాల్గొన్నాయి. ఎంతో బలిష్టమైన ఎద్దులు బండను లాగుతూ తమ ప్రతాపాన్ని ప్రదర్శంచాయి. పోటీలు హారాహోరిగా సాగడంతో గ్రామ వీధులన్ని సందడిగా మారాయి. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఎద్దుల యజమానులకు ఆ గ్రామానికి చెందిన బాదాడ కార్తీక్ తన చేతుల మీదుగా మొదటి బహుమతిగా రూ.15 వేలు, రెండవ బహుమతి రూ.10 వేలు, మూడవ బహుమతి రూ.5 వేలు గ్రామ పెద్దలతో కలిసి అందజేశారు. ఈ సందర్బంగా బహుమతుల దాత బాదాడ కార్తీక్ మాట్లాడుతు గ్రామీణ క్రీడలను ఆదరి5ంచడం, పైతుల్లో ఉత్సాహాన్ని నింపడం కోసమే ఇటువంటి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గెలుపు ఓటమిలు సహాజమే.. సి.ఐ. రవిశంకర్‌రెడ్డి



**ఆలూరు,మార్చి 19,ప్రబాతవార్త:** క్రీడా పోటీలలో గెలుపు ఓటమిలు సహాజమేనని యువతా క్రీడా స్పూర్తితో ఐక్యత కావాలని సిఐ.ఐ.రవిశంకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిదిలోని మనేకుర్తి గ్రామంలో ఉగాది పండుగ దినాన జరిగే శ్రీరామలింగేశ్వరస్వామి రతోత్సవం సందర్భంగా గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నాలుగు రోజులుగా సాగాయి. ఫైనల్ మ్యాచ్‌లో మనేకుర్తి శజవాజీ గ్రూప్, హులేబీడు జీసస్ గ్రూపు పోటీ పడగా మ్యాచ్ డ్రా జరిగింది. ఎంపెయిర్, నిర్వాహాకుల నిర్ణయంతో సూపర్ ఓవర్ క్రీడాలో ఒక రన్ తో హులేబీడు జీసస్ విన్నర్‌గా నిలిచింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు గ్రామాలలో పండుగ వాతావరణంలో నిర్వహించే క్రీడా పోటీలు ఐక్యతతో పాటు గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వక్తలు సూచించారు. మొదటి బహుమతి కెసి లింగయ్య, హాంపి తిరుమల రూ.15 వేలు, రెండవ బహుమతి ఎం.చంద్ర,ఎం.విజయ్ రూ.10 వేలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై మన్మద విజయ్, టిడిపి మండల కన్వీనర్ శీనప్ప, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిది మనేకుర్తి రాజశేఖర్, ఆలూరు, చింతకుంట సోసైటి చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# రూ.200 టిక్కెట్లు థియేటర్‌లో.. వసతులు నిల్..!



**పత్తికొండ, మార్చి 19,ప్రబాతవార్త:** సినిమా థియేటర్ నిర్వాహాకులు రూ.200 నుండి 300 వరకు టికెట్లు అమ్ముతున్నారేగాని థియేటర్ లోపల సీట్లు సరిగా లేవని కనీసం టాయిలెట్స్ కూడా సక్రమంగా లేవని అబిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఉగాది పండుగ సంధర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సినీ హీరో పవన్‌కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా విడుదల సంధర్భంగా పట్టణంలోని థియేటర్ వద్దకు భారీ చేరుకొని టికెట్లు కొనుగోలు చేశారు. లోపలకి వెళితే అపరిశుభ్రత ఎక్కడి చెత్త అక్కడి తిష్ట వేశాయి. ఇక తినుబండారాలు దుకాణాదారులు ఇష్టాలను సారంగా అధిక దరలకు విక్రయిస్తు నిభందనలకు విరుద్దంగా అమ్ముతు సొమ్ము చేసుకుంటున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదని అభిమానులు ఆరోపించారు.

# వైభవంగా శ్రీజనార్ధనస్వామి రథోత్సవం



**ఆస్పరి,మార్చి 19,ప్రబాతవార్త:** మండల కేంద్రమైన ఆస్పరిలో వెలసిన శ్రీజనార్ధనస్వామి రథోత్సవం అంగరంగ వైబవంగా జరిగింది. గురువారం ఉగాది పర్వదినం సందర్భంగా ఉదయం స్వామివారికి గంగపూజ, ఆకులపూజ, పంచామృతాభిషేకం, మహా మంగళహారతి తదితర పూజలు చేశారు. సాయంత్రం గ్రామ పురవీధులలో పల్లకిని ఊరేగించారు.అనంతరం వీరశేఖర్‌రెడ్డి ఇంటి నుండి కుంభోత్సవాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి రథోత్సవానికి పూజలు చేశారు. అశేష భక్తజనులు రథాన్ని ముందుకు లాగారు. రథోత్సవాన్ని తిలకించేందుకు ఆస్పరి, చొక్కనహళ్ళి, శంకరబండ గ్రామాల నుండి భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూలింటి రాదమ్మ, రాఘవేంద్ర, సొసైటి చైర్మన్ రత్నమ్మ, మాజీ ఎంపిటిసి కృష్ణ, గోవర్ధన్, అశోక్, ప్రకాష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కేశవరెడ్డి, దత్తాత్రేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం

**దేవనకొండ, మార్చి 19, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండలో ఉగాది పండగ సందర్భంగా గురువారం లక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని పురోహితులు చేపట్టారు. ఈ ఏడాది వర్షాలు ఎలా కురుస్తాయి, పంటలు ఎలా పండుతాయి, ఏయే పంటలకు బలం ఉంటుంది, రాశులు, ఆదాయం, రాజ్యపూజ్యం తదితర విషయాలను భక్తులకు తెలియజేశారు.



# పట్టణాలలో పల్లెల్లో కళ తప్పిన ఉగాది పండుగ వేడుకలు..!

**కనుమరుగవుతున్న సాంప్రదాయ పండుగలు.. వెతికినా దొరకని ఉగాది ఊయలలు.. అంతరించిపోతున్న సాంప్రదాయ పండుగలపై మౌనం..! సెల్ ఫోన్ లకుఇచ్చిన ప్రాధాన్యత పండుగలకు ఇవ్వడం లేదు. కళకళలాడే కుటుంబాలలో పండగపూట అంతా సెల్ ఫోన్ల మయమే.. చెన్నకేశవ స్వామి అరుగులపై కనిపించని పంచాంగ శాస్త్రాలు..!**

**ఆత్మకూరు, మార్చి 19, ప్రబాతవార్త :**

భూమిపై మానవుడు జన్మించినప్పటి నుంచి ఎన్నో కలలు సంప్రదాయాలు ఉన్న మన భారతదేశంలో నేటికీ ప్రపంచ దేశాలకు చాటి చెప్పే పెద్ద సంప్రదాయ పండుగలను పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం జరుగుతుంది అన్ని కులమతాలు ఐక్యంగా అన్నదమ్ముల కలిసిమెలిసి సాంప్రదాయ పండుగ వేడుకలను పెద్ద ఎత్తున పురస్కరించుకుంటారు ముందుగా నాగుల చవితి పండుగ వచ్చిందండి కొత్త కొబ్బరి గిన్నెలో పాలు పోసి పుట్ట దగ్గరికి వెళ్లి నాగరాజ స్వామికి పాలు పోసి తమ మొక్కులు తీర్చుకుంటూ దాదాపు నెలరోజుల పాటు నాగుల చవితి పండుగను శ్రావణమాసంలో జరుపుకుంటారు ఇది ముగిసిన తర్వాత అక్టోబర్ మాసంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విజయాలను సాధించే విజయదశమి పండగను తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి బ్రహ్మోత్సవం వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించుకునేవారు వీటితోపాటు బొజ్జ గణపయ్యకు వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటారు దీపావళితో ఇల్లంతా దీప కాంతులతో వెలిగించి ఆనందోత్సవాలను నిర్వహించుకుంటారు సంక్రాంతి పండుగ వచ్చిందంటే ఆ నెల అంతా ప్రతి ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి పశువుల పేడతో గొబ్బెమ్మలు పెట్టి పూలు పెట్టి ప్రత్యేక పూజలు చేసేవారు కార్తీక మాసంలో ఉపవాస దీక్షలను నిర్వహించుకునేవారు ఉగాది పండుగ వచ్చిందంటే తెలుగు నామ సంవత్సరంగా ప్రతి రైతు ఇంట పాడి పశువులతో కళకళలాడుతూ రైతన్న పంటలు పండించిన ధాన్యాన్ని ఇంటి నిండా పెట్టుకొని కుటుంబంతో కలిసిమెలిసి పండుగను జరుపుకునే వారు ఉగాది పర్వదినం రోజున పట్టణాలలో పల్లెల్లో కళ తప్పిన ఉగాది పండుగ పర్వదినం గురువారం ఆత్మకూరు ప్రాంతంలో పండుగ వాతావరణం కనిపించలేదు పండగ రోజున సాంప్రదాయమైన పట్టు నూతన వస్త్రాలు ధరించి నూతన సంవత్సరం ఉగాది పండగ రోజున నిర్వహించుకుంటారు ఉగాది పండగ వచ్చిందంటే గ్రామీణ ప్రాంతాలలో పట్టణాలలో ఊయలలు వేసి పిల్లాపాపలతో కలిసి ఆ కుటుంబాలు ఉగాది వేడుకలను పెద్ద ఎత్తున జరుపుకునే వారు రోజులు మారుతున్న టెక్నాలజీ పెరుగుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలు పట్టణాలలో సాంప్రదాయ పండుగలు అంతరించిపోయే పరిస్థితి నెలకొందని చెప్పవచ్చు పండుగ రోజు నూతన వస్త్రాలు ధరించి కుటుంబంతో కలిసి ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ప్రత్యేక పూజలు జరుపు కోవాలి సెల్ ఫోన్ లోకి ఇచ్చిన ప్రాధాన్యత నేటి కుటుంబాలలో పండగలకు ఇవ్వడం లేదంటూ కొన్ని సాంప్రదాయ కుటుంబాలలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న ఉగాది పర్వదినం సందర్భంగా కొత్త పంచాంగం తో గ్రామీణ ప్రాంతాలలో పట్టణాలలో చెన్నకేశవ స్వామి అరుగులపై వేద పురోహితులు పండితులు నూతన పంచాంగ శాస్త్రాలు ప్రజలకు వివరించేవారు ఇలాంటివన్నీ అంతరించిపోతున్న సాంప్రదాయ పండగలతో నేటి నుంచి కొత్త అడుగులు వేసే విధంగా సాంప్రదాయ పండుగలను దేశంలో కాపాడుకుంటారా లేక అంతరించిపోయే విధంగా చూసుకుంటారా అనే విషయాన్ని వేచి చూద్దాం

# గోనెగండ్లలో ఘనంగా.. ప్రభోత్సవం



**గోనెగండ్ల,మార్చి,19,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు,మహిళలు ఉదయం నుంచి ఆయా గ్రామాల్లోని సీతీరామదేవాలయం,సుంకులా పర మేశ్వరి, మారెమ్మ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పరాభవ నామ సంవత్సరం ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుతూ గ్రామ పెద్దలు దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అలాగే చింతాలముని నల్లారెడ్డి దేవాలయం నందు ఉదయం నుంచి భక్తులు పూజా కార్య క్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.తులసి అర్చన,ఆకుపూజ,మహా మంగళహరతి పల్లకి సేవ నిర్వహించారు.అలాగే శ్రీ పోతులూరి వీర బ్రహేంద్రస్వామి దేవాలయంలో విశ్వబ్రాహ్మనులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గోనెగండ్లతో పాటు గాజులదిన్నె, ఎర్రబాడు, కైరవాడి,కులుమాల,వేముగోడు,పుట్టపాశం,బైలుప్పల, అగ్రహారం,అలువాల గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం గోనెగండ్లలో అంజనేయస్వామి దేవాలయం నుంచి ఈశ్వరదేవాలయం వరకు ప్రభోత్సవం నిర్వహించారు.ఈ ఉత్సవ కార్యక్రమంలో కోలాటలు,పాటలు,ప్రజలకు ఎంతో ఆకట్టుకున్నాయి.వీరశైవ మఠం ఫీఠాధిపతి శివయ్యస్వామి పల్లకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్య క్రమంలో గ్రామ పెద్దలు డీప్యూటీ తహశీల్దార్ గురురాజారావు, గొవింద్, భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రంగముని, శివరాముడు, సురేష్‌బాబు,సుబ్రమాణేశ్వరరావు,బీజేపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గద్వాల రవినాయుడు, బీజేపీ మండల అధ్యక్షుడు మునిస్వామిగౌడ్, నాయకులు మహేష్,రమేష్,యువకులు,గ్రామ పెద్దలు,భక్తులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

: పవిత్రమైన రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు



**ఆత్మకూరు మార్చి 19 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో మైనార్టీలకు పెద్దపీట వేసిందని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు గురువారం పట్టణంలోని మార్కస్ మసీద్, మహమ్మదీయ మసీద్ ల నందు ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముందుగా మస్జీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు . ఇఫ్తార్ కు విచ్చేసిన ఎమ్మెల్యే బుడ్డా కు మతపెద్దలు, చిన్నారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు ఎమ్మెల్యే బుడ్డా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నామైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నిష్టతో కఠిన ఉపవాసాన్ని ఆచరిస్తారన్నారు. ఈ రంజాన్ మాసం సమాజంలో సామరస్యాన్ని, సంతోషాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముస్లింల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల సీనియర్ నాయకులు శివప్రసాద్ రెడ్డి పట్టణ అధ్యకుడు వేణు గోపాల్, మండల అధ్యక్షుడు రవీంద్ర బాబు, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా, సిఐ మహేశ్వర రెడ్డి, ఇంచార్జ కమిషనర్ ఓబులేష్, నాయకులు నూర్ బెగ్, కలిముల్లా, షాబుద్దీన్, అబ్దులాపురం బాషా, పఠాన్ నాగూర్ ఖాన్, రాజారెడ్డి, మూర్తిజా, కొప్పరపు రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# పశువుల శక్తి సామర్థ్యాలను ప్రదర్శించే పోటీలు యువతకు స్ఫూర్తినిస్తాయి

– రాష్ట్ర మ ంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల, మార్చి 19, ప్రభాతవార్త ప్రతినిధిః** రైతుల జీవితాల్లో అంతర్భాగమైన పశువుల శక్తి సామర్థ్యాలను ప్రదర్శించే ఎద్దుల బలప్రదర్శన పోటీలు యువతకు స్ఫూర్తినిస్తాయని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. గురువారం ఉగాది పండుగ మరియు అంకాలమ్మ తిరునాలను పురస్కరించుకొని సాంబవరంలో ఎద్దుల బలప్రదర్శన పోటీలను మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరైన ప్రారంభించారు. ఈసందర భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ సాంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకోవడంలో ఇలాంటి పోటీలు కీలకపాత్ర పోషిస్తాయని, గ్రామాల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో సాంబవరం గ్రామ సర్పంచ్ జూపల్లి రాం గోపాల్‌రెడ్డి, జూపల్లి రామ భూపాల్‌రెడ్డి, జూపల్లి వెంకటరమణారెడ్డి, జిల్లెల హస్మోద్దిన్, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్, గోస్పాడు మండల కన్వీనర్ తులశీశ్వం రెడ్డి, జిల్లెల చంద్రశేఖర్‌రెడ్డి, కొండపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, వుశేన్‌సా, గోస్పాడు మండలంలోని గ్రామాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మైపర్‌లో ప్రపంచ కిడ్నీ దినోత్సవ అవగాహన కార్యక్రమం

**కర్నూలు విద్య, మార్చి 19, ప్రభాతవార్తః** ప్రపంచ కిడ్నీదినోత సవం సందర్భంగా మదర్ థెరిసా ఇన్స్టిట్యూట్ అఫ్ ఫార్మాస్యుటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ కళాశాల అడిటోరియంలో అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈకార్యక్రమం ద్వారా విద్యార్థులు అధ్యాపకులకు కిడ్నీ ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత, కిడ్నీ సంబంధిత వ్యాధుల నివారణ గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిమ్స్ ఆసుపత్రి డా.కె అనంతరావు హాజరై విద్యార్థులకు విలువైన ఉపన్యాసం ఇచ్చారు. కిడ్నీ వ్యాధులను ప్రారంభ దశలో గుర్తించడం, జీవనశైలి మార్పులు, దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధులను నివారించే విధానాల గురించి వివరించారు. ఈసందర్భంగా డా.అనంతరావు మాట్లాడుతూ మనశరీరంలో కిడ్నీలు వ్యర్థపదార్థాలను తొలగించడం, ఎలక్ట్రోలైట్ సమతుల్యతను నిలుపుకోవడం, రక్తపోటును నియంత్రించడం వంటి ముఖ్యమైన పనులను నిర్వహిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు డి ఫార్మా, బి ఫార్మా విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అతిథి ప్రసగాన్ని అసక్తిగా విన్నారు.

# అంగరంగ వైభవంగా లక్ష్మమ్మవ్వ రథోత్సవం

– వేలాదిగా తరలివచ్చిన భక్తులు

– బందోబస్తు నిర్వహించిన పోలీసులు



**మంత్రాలయం, మార్చి 19, ప్రభాతవార్త;** మండల పరిధిలోని బూదూరు గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మమ్మ రథోత్సవ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా ఉదయం నుంచే అమ్మవారికి అర్చకుల ఆధ్వర్యంలో విశేష పూజలు చేశారు. మహా మంగళమారతి, కుంకుమార్చన, అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. భక్తులు కుంభాలు, కలశాలతో ఊరేగింపుగా వచ్చి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం అశేష భక్తుల మధ్య మంగళ వాయిద్యాలు, మేళతాళాలు, భీరప్పడోళ్ల వాయిస్తూ మహా రథోత్సవం నిర్వహించారు. తరలివచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మికాంత్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వార్త కథనానికి స్పందన.. పేకాటను నియంత్రించడంలో విఫలం

**ఆదోని క్రైమ్ మార్చి 19 ప్రభాతవార్త:** ఆస్పరి సీఐ గంగాధరన్ను వీఆర్కుపంపుతూ డీఐజీ కోయ ప్రవీణ్ ఆదేశాలు జారీచేసినట్లు జిల్లా పోలీసు వర్గాలు తెలిపాయి. రెండు రోజుల కిందట చిన్నహోతూరు గ్రామ సమీపంలో జూద స్థావరంపై జిల్లా ప్రత్యేక పోలీసు బలగాలు దాడులు చేసి, రూ 5.30 లక్షలు, 8 ద్విచక్రవాహనాలు, 17 చరవాణులు స్వాధీనం చేసుకొని, 18 మందిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. పేకాటను నియంత్రించడంలో స్థానిక పోలీసులు విఫలమయ్యారని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

# ప్రేమతో..కొట్టుకుందాం..రా

- నేడు ప్రేమ కోసం పిడకలతో కొట్టుకోనున్న ప్రజలు
- ఆనవాయితీగా.. కైరుప్పల ఆచారం
- స్వామివారిపై ఉన్న భక్తితోనే ఈ పమరం ప్రజలు





**ఆస్పరి, మార్చి 19,ప్రభాతవార్త:** మండల పరిదిలోని కైరుప్పలగ్రామంలో నేడు(శుక్రవారం)పిడకల సమరానికి సై అంటూ ప్రేమతో పిడకలతో కొట్టుకుందాం..రా అంటున్నారు. ఇది కైరుప్పల గ్రామంలో అనవాయితీగా వస్తున్న ఆచారం. పిడకల సమరం ప్రేమికులను కలపడం ఏమిటని అనుకుంటున్నారా..ఇది నిజమేనని చెబుతున్నారు. కైరుప్పల గ్రామస్తుల తమ ఇష్టదైవాలను కలిపేందుకు పూర్వం తమ గ్రామస్తులు ఈ యుద్ధం సాగించినట్లు వివరిస్తున్నారు.ప్రతి ఏడాది ఉగాది సంధర్భంగా ఈ ఉత్సవాలను భక్తిశ్రద్దలతో నిర్వహిస్తారు. విహార యాత్రకు వెళ్లి శ్రీవీరభద్రస్వామి తనను తారాస పడిన కాళీకాదేవిని వివాహం చేసుకుంటానని మాట ఇచ్చాడట. అయితే తరువాత స్వామి మాటతప్పడంతో కాళీకాదేవి వర్గీయులకు తీవ్ర అగ్రహం కలిగించింది. తమకు అందుబాటులో ఉన్న పిడకలతో స్వామి వర్గీయులపై దాడికి దిగారు. వీరభద్రస్వామి వర్గీయులు కూడా పిడకలతో ఎదురుదాడికి దిగారు. ఈ వర్గాల మధ్య ఈ దాడి ప్రతిదాడికి రణరంగాన్ని తలపించింధి. అయితే నిమ్న కులానికి చెందిన కాళీకాదేవి అగ్రవర్ణాలకు చెందిన వీరభద్రస్వామితో గ్రామ పెద్దలు పంచాయితీ పెట్టి వివాహం చేవారని గ్రామస్తులు చెబుతున్నారు. ప్రాణాలు తెగించి తన కోసం పోరాడిన వర్గీయులకు వీరభద్రస్వామి, కాళీకాదేవిలు కోరిన కోర్కెలు తీర్చినట్లు స్థల పురాణం చెబుతుంది. ఆనాటి నుండి నేటి వరకు శ్రీవీరభద్రస్వామి శ్రీకాళీకాదేవి ప్రేమ వ్యవహారం కారణంగా భక్తులు పిడకల సమరం జరుపసుకోవడం ఆచారంగా వస్తుంది.

**పిడకల సమరం ఇలా సాగుతుంది:**

కైరుప్పలలో జరిగే పిడకల సమరానికి పుష్పాలదొడ్డి, చెన్నంపల్లి, లింగాలయదొడ్డి, కారుమంచి, కల్లుపరి, బిల్లేకల్లు తదితర గ్రామాల నుండి ప్రజలు తమ కోరికలు తీర్చిన వీరభద్రుడు కి మొక్కు బదులు సమర్పించేందు నెలల తరబడి ఇంట్లో ఉన్న పవువుల పేడతో పిడకలు తయారు చేస్తారు. ఉగాది మరుసటి రోజు దేవుడి సన్నిదానానికి చేరుస్తారు. భక్తులు రెండు వర్గాలుగా విడిపోయి పిడకెలతో కొట్టుకుంటారు. దెబ్బలు తగలకుండా గోనెసంచులు ముసుగు ధరిస్తారు. ఇప్పటికల్ల సమరం అరగంటపాటు వేలాది మంది భక్తుల నడుమ సాగుతుంది. వారిలో కొంతమంది గాయాలకు గురి అవుతారు. గాయానికి స్వామివారి భండారం రాసుకొని ఇంటి ముఖం పడుతారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు వేలాది మంది కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భక్తులు పాల్గొంటారు. ఈ ఉత్సవాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ డియస్పీ వెంకటరామయ్య పర్యవేక్షణలో ఆస్పరి సి.ఐ.గంగాధర్ ఆధ్వర్యంలో భారీ భంధోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# గోనెగండ్ల వైభవంగా మారెమ్మ, సుంకులా పరమేశ్వరి దేవర మహోత్సం



**గోనెగండ్ల, మార్చి, 19,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలో గురువారం ఉగాది పర్వదినంను పురష్కరించుకొని గ్రామంలో మారెమ్మ,సు ంకులాపరమేశ్వరి దేవి దేవర మహోత్సవం కార్యక్రమాలను భక్తులు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి మేళ తాళలతో పూర్ణకుంభాలతో మారెమ్మ అమ్మవారికి వందలాది మంది భక్తులు నైవేద్యం సమర్పించారు.గురువారం తెల్ల వారుజామున మారెమ్మ అమ్మవారికి బలిని సమర్పించారు.అలాగే సుంకలాపరమేశ్వరి దేవి కి భక్తులు మేళతాళలతో పూర్ణకుంభాలతో నైవేద్యంను,సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.గ్రామాన్ని ప్రజలను చల్లగా చూడాలని భక్తులు దేవరలను కోరారు.బలులు సమర్పించారు.ఇద్దరి గ్రామాదేవతల దేవర మహోత్సవం జరగడంతో గ్రామంలో భక్తి వాతవరణం అలుముకుంది.అంతకుముందు మారెమ్మ,సుంకలమ్మ,దేవాలయాలను విద్యుత్ దీపాలతో,రంగులతో సుందరంగా అలకంరించారు.వేలాది మంది భక్తులు అమ్మవారికి భక్తిశ్రద్దలతో ప్రసాదాలను సమర్పించారు. మొక్కలు తీర్చుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య



**పాములపాడు, మార్చి 19, ప్రభాతవార్తః** మండలంలోనిఇస్కాల గ్రామానికి చెందిన లీలావతి అనే వివాహిత పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్నారు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతురాలి భర్త మధు మద్యానికి బానిసై కుటుంబ బాధ్యతలు పట్టించుకోకుండా తిరుగుతున్నారని పలుమార్లు భార్య భర్తను వారించినప్పటికి భర్త ప్రవర్తనలో మార్పురాకపోవడంతో ముగ్గురు కుమార్తెలున్నారని కుటుంబ పరిస్థితి ఎలా అని తీవ్ర మనోవేదనకు గురై 18న పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు ఆత్మకూరులో ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వా సుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ కోలుకోలేక గురువారం మృతిచెందారు.మృతురాలి తల్లి లక్ష్మీదేవి ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ రమణ తెలిపారు.

# కంబదహాల్లో ఎద్దుల గిరిక పోటీలు..

: భారీగా తరలివచ్చిన రైతులు



**పెద్దకడబూరు మార్చి 19 ప్రభాతవార్త :** మండల పరిధిలో కంబదహాల్ గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా టిడిపి మంత్రాలయం ఇంచార్జ్ రాఘవేందర్ రెడ్డి రామకృష్ణారెడ్డి గ్రామ పెద్దల సహకారంతో యువ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ మురళి కృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఎద్దుల గిరిక పోటీలు గురువారం అట్టాసంగా జరిగాయి ఈ పోటీలు హోరహోరిగా జరిగాయి పోటీల్లో పాల్గొనేందుకు చుట్టుపక్కల గ్రామాల రైతులు భారీగా హాజరయ్యారు పోటీలో గెలుపొందిన ఎద్దుల యాజమాన్యులకు నగదు బహుమతులను టిడిపి యువ నాయకుడు మురళి కృష్ణ గ్రామ పెద్దలు అందజేశారు ఈ కార్యక్రమంలో మధు రవి రామాంజిని ఆర్గనైజర్లు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ముగిసిన శ్రీ షిరిడి సాయిబాబా పవిత్రోత్సవాలు



**బనగానపల్లె, మార్చి 19 ప్రభాతవార్త :** బనగానపల్లె పట్టణ శివారులో గుత్తి రోడ్డులో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా సేవాశ్రమంలో మందిర వార్షికోత్సవం మరియు సద్గురు సాయి 124 అడుగుల సాయిబాబా దివ్యమూర్తి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పవిత్రోత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. పూజ్య గురుదేవులు శ్రీ శ్రీ అమ్ముల సాంబశివరావు గారి ఆశీస్సులతో ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఉత్సవాలలో భాగంగా, ఈసారి శ్రీ షిరిడి సాయిబాబా మందిరం 17వ వార్షికోత్సవం మరియు 124 అడుగుల సాయిబాబా విగ్రహం 5వ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించబడింది. పవిత్రోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ సుమారు 3,000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. పూజ్య గురుదేవుల వద్ద దీక్ష తీసుకున్న సాయి గురువులచే ఆధ్యాత్మిక సత్సంగాలు, ప్రసంగాలు నిర్వహించ బడ్డాయి. ఇదే సందర్భంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో సుమారు 1,000 మందికి ఈ సి జి 2 డి ఎకో, రక్తపోటు (బి పి) వంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదనంగా భక్తులకు ఉచితంగా వస్త్రాలు కూడా అందజేశారు. వారం రోజుల పాటు సాయిసేవకులు, సాయి భక్తులచే హోమాలు, పూజలు నిర్వహించబడ్డాయి. సాయిబాబా వారికి ప్రతిరోజూ అభిషేకాలు నిర్వహించారు. పూజ్య గురుదేవులు అమ్ముల సాంబశివరావు గారి దర్శనం కోసం భక్తులు సాయిబాబా పల్లకిని మోసుకుంటూ పాదయాత్రగా ఆశ్రమానికి చేరుకున్నారు. సాయి భక్తుల దర్శనార్థం సాయిబాబా విగ్రహంతో ఆశ్రమ కమిటీ ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించబడింది. అలాగే సాయి సేవకులు, భక్తులచే సాయిబాబా వారికి పుష్పాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథ రెడ్డి దంపతులు పాల్గొని సాయిబాబాను దర్శించుకున్నారు. మొత్తం కార్యక్రమాలు పూజ్య గురుదేవులు శ్రీ శ్రీ అమ్ముల సాంబశివరావు గారి ఆశీస్సులతో ఆశ్రమ కమిటీ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.



# యువత పోటీ పరీక్షలకు సిద్ధం కండి..

– ఉగాది కానుక జాబ్ క్యాలెండర్ విడుదల

– టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి



**మంత్రాలయం, మార్చి 19, ప్రభాతవార్త;** యువకులంతా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన నేపథ్యంలో గురువారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే 20 నెలల్లోనే 6,28,347 ఉద్యోగాలను యువతకు అందించడం జరిగిందన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరం కానుక భారీగా ఉద్యోగ కల్పనకు శ్రీకారం చుట్టిందని, రాష్ట్రంలోని యువతకు బంగారు భవిష్యత్ అందించేందుకు ఈ జాబ్ క్యాలెండర్ ప్రకటించిందని తెలిపారు.

– శాఖల వారీగా భారీ నోటిఫికేషన్లు....

జాబ్ క్యాలెండర్‌లో ప్రధానంగా విద్య, పోలీసు శాఖలకు పెద్దపీట వేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీని ప్రకటించి భారీగా టీచర్ పోస్టులను భర్తీ చేసిందని... నేడు మరోసారి డీఎస్సీని, జూనియర్ లెక్చరర్ పోస్టుల కోసం 3 వేల ఖాళీలను కేటాయించిందన్నారు. ఉన్నత విద్యను బలోపేతం చేసే దిశగా వివిధ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 1500 అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తుందని, పరిపాలన విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల కోసం దాదాపు 600 పోస్టులతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం 1000 పోలీసు కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపిందన్నారు. నోటిఫికేషన్ విడుదల నుంచి పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి, నియామక ప్రక్రియ ముగిసేవరకు ప్రతి దశకూ ఈ క్యాలెండర్‌లో స్పష్టమైన గడువులను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నిరుద్యోగులు ఉద్యోగాల కోసం సన్నద్ధమై పరీక్షలు రాసి అధిక మార్కులు సాధించి పోస్టులను కైవశం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మధ్య దళాలను నమ్మి మోసపోవద్దన్నారు.

# మాజీ సి.ఎం.జగన్‌ని కలిసిన ఆస్పరి వాసి సుబాన్‌బీ



**ఆస్పరి, మార్చి 19, ప్రబాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఫ్లైట్‌లో మరర్యాద పూర్వకంగా కలిసిన ఆస్పరి మండలం పలుకూరుబండ హాసన్ కూతరు డి.సుబాన్‌బీ అనే అమ్మాయి కలువడం జరిగింది. గురువారం విలేకర్లతో ఆమె మాట్లాడుతు జగన్‌మోహన్‌రెడ్డి తనను పిలిచి మాట్లాడడం చాల సంతోషంగా ఉందని తాను ఆర్మీలో ఉద్యోగం చేస్తున్నానని తెలిపానని ఆయన సంతోషం వ్యక్తం చేశారని, ఈ సందర్భంగా ఆస్పరి మండలంలోని సమస్యలను ఆయన కు వివరించినట్లు తెలిపారు.

# ఉగాది పురస్కారం అందుకున్న శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహాస్వామి అర్చకులు

**బేతంచెర్ల, మార్చి 19, ప్రభాతవార్తః** తెలుగు సంవత ్సరాది పరాభవనామ సంవత ్సరం సందర భంగా రాష్ట్ర ప్రభుత్వం అర్చకులు వేదపండితులకు ఇచ్చిన ఉగాది పరుస్కారాన్ని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానం ముఖ్య అర్చకులు పూజారి రాఘవయ్య గురువారం అమరావతిలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు చేతులమీదుగా పురస్కారం అందుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆలయాల్లో అసిసె ్టంట్‌కమిషనర్ పరిధిలోని గల ఆలయాల నందు వేదపండితులు, అర్చకులుగా సేవలు అందిస్తున్న 60 ఏళ్ళ వయసు పైబడిన వారికి ఈపురస్కారానికి ఎంపికైనట్లు అసిసె ్టంట్ కమిషనర్ ఈవో రామాంజనేయులు తెలిపారు. రాఘవయ్య పురస్కారం అందుకోవడం పట్ల అర్చకులు, వేదపండితులు, ఆలయ సిబ్బందితో పాటు అసిస్టెంట్ కమిషనర్ రామాంజనేయులు అభినందనలు తెలిపారు.